

# GVMC *e-Newsletter*

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation*
*- September 2016*

**విశాఖలో రూ.8.70 కోట్లతోఎన్.టి.ఆర్ భరోసా ఫింఛన్లు**

- రాష్ట్ర మానవవనరుల శాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు

- 14686 నూతన పింఛన్లకు రూ.1.87 కోట్లు
- 30వేలమంది కి ప్రభుత్వ స్థలాల్లో గృహాలు రెగ్యులేషన్ అక్టోబరు నెలాఖరులో
- అక్టోబరు 2 నుండి చంద్రన్న భీమా పథకం ప్రారంభంఈ
- ప్రతినెల 1 వ తేది నాటికే ఫింఛన్లు
- సంక్షేమ - అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణే ధ్యేయం
- భవిష్యత్‌లో భీమిలి నియోజకవర్గం అభివృద్ధి

జివియంసి పరిధిలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి రూ.8.70 కోట్లు వెచ్చిస్తున్నట్లు రాష్ట్రమానవవనరులు, విద్యాశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మారికవలస రాజీవ్ గృహకల్ప కమ్యూనిటీ హాలులో శుక్రవారం ఆయన ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు, కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో 14686 పింఛన్లు పెండింగ్‌లో నున్న వాటిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు మంత్రి వివరించారు. ఇందుకోసం ప్రతినెల రూ.1.87 కోట్లు అధికంగా వ్యయమవుతుందని పేర్కొన్నారు. 296 జి.ఓ ప్రకారం ప్రభుత్వ ఖాళీ స్థలాలలో 100 గజాల ఇల్లు నిర్మించుకొన్న వారికి అక్టోబరు నెలాఖారులో హక్కు పత్రాలు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. సుమారు 30 వేల మందికి ఈ పథకం వలన లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామిలను నేరవేరుస్తుందని స్పష్టం చెశారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం, విమానాశ్రయాల నిర్మాణంతో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తున్నట్లు వెల్లడించారు. పింఛన్లను ప్రతి నెల ఒకటవ తేది నాటికి వారి బ్యాంక్ అకౌంట్స్‌లో జమ అయ్యేలా చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. అసంఘటిత కార్మికులకు అక్టోబరు 2 నుండి చంద్రన్న భీమా పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం వలన ఎవరైనా కార్మికులు మరణిస్తే రూ.5 లక్షల వరకు భీమా లభిస్తుందని వెల్లడించారు.

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా రాష్ట్రాభివృద్ధికి, చంద్రబాబు సేస్తున్న కృషిని కొనియాడారు.భవిష్యత్‌లో భీమిలి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధికి అవకాశం ఉందని వెల్లడించారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి వృత్తిపరమైన కుట్టు మిషన్లు తదితర అంశాలలో శిక్షణనిస్తున్నారని, ఇంకా అవసరమైన వారు వారి పేర్లను యుసిడి విభాగంలో నమోదు చేసుకోవచ్చునని వివరించారు.

యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాసన్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తు మహిళల ఆర్థికాభివృద్ధిక, నిరోద్యోగులకు వృత్తి శిక్షణా కార్యక్రమాలు, జాబ్ మేళాల నిర్వహణ ద్వారా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

సమావేశంలో వార్డు సభ్యులు మాజీ వుడా వి.సి యస్.ఏ రెహమాన్, వుడా సెక్రటరీ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ యం.సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి పింఛన్లను, కుట్టు మిషన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు.





**అక్టోబరు 5న జోన్-2 పరిధిలో ఖాళీగానున్న దుకాణములు, మార్కెట్లకు బహిరంగ వేలం**

-రెండవ జోన్ కమిషనర్ పి.నల్లనయ్య

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెందిన రెండవ జోన్ పరిధిలో ఖాళీగా నున్న దుకాణములు, మార్కెట్లకు అక్టోబరు 5వ తేది ఉదయం 11 గంటలకు జోన్-2 కార్యాలయం ఆశీలుమెట్ట వద్ద బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జోన్-2 పరిధిలో దుకాణములు పాండురంగాపురం షాపింగ్ కాంప్లెక్స్‌లో (బి.ఎఫ్) షాపు నెంబరు.08 (యస్.టి.కోటా) శివాజీపార్కు షాపింగ్ కాంప్లెక్స్ షాపునెంబరు 01, 02 మరియు 04, సీతమ్మధార షాపింగ్ కాంప్లెక్స్ (పాతది) లో షాపునెంబరు 09లకు బహిరంగ వేలం నిర్వహించెదరు.

మార్కెట్లు నెహ్రూబజార్ రోడ్ ప్రక్కన ఆశీలు (63 షాపులు మినహాయించి), వాల్తేరు వారాంతపు సంతలకు పై వివరించిన తేది, సమయాలలో బహిరంగ వేలం నిర్వహించెదరు. కావున ఆసక్తి ఉన్న పాటదారులు బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు.

**నేటివరకు 3 లక్షల మంది చంద్రన్న భీమా పథకంలో చేరిక**

-కమిషనర్ హరినారాయణన్

- జూలై 12 నుండి ప్రజాసాధికార సర్వే నిర్వహణ
- సమాచార సేకరణలో 1050 మంది ఎన్యూమరేటర్లు
- సెప్టెంబరు 26 వరకు 3 లక్షల మంది చేరిక
- నమోదు చేసుకోని వారు ఎన్యూమరేటర్ ను సంప్రదించండి

ప్రజా సాధికార సర్వే జూలై 12 నుండి నేటివరకు కొనసాగుతున్నట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. 1050 మంది ఎన్యూమరేటర్లు సమాచార సేకరణలో పాల్గొన్నారని వెల్లడించారు. సెప్టెంబరు 26 వరకు సర్వే ప్రకారం 3 లక్షల మంది చంద్రన్న భీమా పథకం లో చేరినట్లు వివరించారు. ఇంకను చాలా మంది అర్హులు నమోదు కానందున అటువంటి వారి కోసం ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.

ప్రజాసాధికార సర్వేలో భాగంగా చంద్రన్న భీమా పథకంలో నమోదు చేసుకోడానికి 18-70 సంవత్సరాల వయస్సు కలిగి నెలకు పదిహేను వేల రూపాయలలోపు ఆదాయం కలిగిన అసంఘటిత కార్మికులందరిని చేర్చుకొనుటకు సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు.

కావున సర్వే పూర్తయి, భీమాలో నమోదుకాని వారు వారి ప్రాంతానికి చెందిన ఎన్యూమరేటర్‌ను కలసి రూ.15 సర్వీసు ఛార్జి చెల్లించి నమోదు కావలసినదిగా కోరారు. కుటుంబంలో ఎంత మంది అర్హులు వున్నను వారందరు నమోదు కావచ్చునని పేర్కొన్నారు.

సర్వే పూర్తి కాని ప్రాంతంలో అర్హత కలిగిన ప్రజలందరూ ప్రజాసాధికార సర్వే నిమిత్తం మీ గృహానికి వచ్చే ఎన్యూమరేటర్‌కు బ్యాంకు ఖాతావివరాలు, ఆధార్ కార్డు యొక్క వివరములు అందజేసి చంద్రన్న భీమా పథకంలో నమోదు చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**జీవియంసి జాబ్ మేళాకు 1465 మంది హాజరు**

-కమిషనర్ హరినారాయణన్

- 488 మంది అభ్యర్థుల ఎంపిక
- ఆయా సంస్థలు త్వరలోనే పోస్టింగ్ ఉత్తర్వులు జారీ
- 22 కంపెనీలు, సంస్థలు జాబ్‌మేళాలో భాగస్వామ్యం
- జివియంసి, ఎడుబ్రిడ్జి ప్రైవేట్ లిమిటెడ్ జాబ్ మేళాకు స్పందన

జివియంసి, ఎడుబ్రిడ్జి ప్రైవేట్ సంస్థలు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జాబ్ మేళాకు 1465 మంది హాజరు కాగా 488 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు వెల్లడించారు. మొత్తం 22 కంపెనీలు, సంస్థలు జాబ్ మేళాలో పాల్గొన్నట్లు వివరించారు. 488 ఎంపికైన అభ్యర్థుల్లో 80 మందికి శిక్షణనిస్తారని, మిగిలిన 480 మందికి ఆయా సంస్థలు పోస్టింగ్ ఉత్తర్వులు జారీచేస్తాయని వెల్లడించారు.

జాబ్ మేళాలో ఎంపిక కాని అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణనిస్తారని, వారికి నచ్చిన విభాగంలో శిక్షణ పొందవచ్చునని కోరారు. శిక్షణా కాలం మూడు నెలలు పూర్తి కాగానే వారికి తగు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

***SBM Activities at various zones***




SWACHH BHARAT MISSION
Anniversary Celebrations
GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION


SWACHH BHARAT MISSION
2
Anniversary Celebrations
GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

విశాఖపట్నం

తేది: .09.2016

## ప్రత్రికా ప్రకటన

స్వచ్ఛ భారత్ మిషన్ ఆవిర్భవించి 2 అక్టోబర్ 2016 నాటికి రెండు సంవత్సరములు పూర్తైన సందర్భంగా ప్రభుత్వం వారి ఆదేశం మేరకు సెప్టెంబర్ 25 తేది నుండి అక్టోబరు 02 తేది వరకు జోనల్ కమీషనరు వారి పర్యవేక్షణలో జి.వి.ఎం.సి. పరిధిలోని అన్ని వార్డులయందు రోజువారి ప్రత్యేక కార్యక్రమములు ఏర్పాటు చేయడమైనది.

| | |
|---|---|
| 25.9.16 | స్వచ్ఛ భారత్ వారోత్సవాలు అన్ని వార్డులయందు ప్రారంభించుట మరియు స్వచ్ఛాగ్రహీలు మరియు స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు తో బహిరంగ మల విసర్జన రహిత స్థాయికి నిర్మూలన కొరకు ప్రచార కార్యక్రమం నిర్వహించుట. |
| 26 నుండి 29 సెప్టెంబర్ వరకు | అన్ని వార్డులయందు ప్రజా సదస్సులు నిర్వహించి గత రెండేళ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం ద్వారా ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు పారిశుధ్య నిర్వహణలో మార్పులు గూర్చి తెలియజేయుట. |
| | వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది చే స్వచ్ఛంద సంస్థలు , స్వయం సహాయక బృందాలు, నివాస సంక్షేమ సంఘాలు సభ్యులను భాగస్వామ్యం చేస్తూ ప్రతి వార్డులోని పారిశుధ్య నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించుట |
| 30.09.16 | అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు పరిశుభ్రత దినమును పాటించుట మరియు పరిశుభ్రత పై అవగాహన కలిగించుట |
| 01.10.2016 | రైల్వే వారి సహకారంతో రైలు పట్టాల వెంబడి ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ చేపట్టుట.<br>నివాస ప్రాంతాలు వాటి పరిసరాల పరిశుభ్రత మరియు అంటువ్యాధులు రాకుండా నివారణ చర్యలపై వార్డు ప్రజలను చైతన్యం చేస్తూ ప్రచారం కార్యక్రమం నిర్వహించుట |
| 02.10.2016 | • కొత్తగా నిర్మించిన సామాజిక మరియు ప్రజా మరుగుదొడ్లను ప్రారంభించుట.<br>• ఘన వ్యర్థపదార్థములనుండి సేంద్రియ ఎరువులుగా మార్చుటకు శ్రీకారం చుట్టుట.<br>• కొత్తగా సమకూర్చుకొన్న వాహనములను మరియు పరికరాలను ప్రారంభించుట.<br>• ప్రతీ వార్డు లో పారిశుధ్య నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన పాఠశాలలు , ఆసుపత్రులు , సంఘములు , నివాస సంక్షేమ సంఘాలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, వ్యక్తులకు స్వచ్ఛతా అవార్డులను ప్రదానం చేయుట. |

పై కార్యక్రమములను విజయవంతం చేయుటకు గాను పత్రికలూ మరియు మీడియా వారు తమ వంతు సహకారం అందించవలసినది గా కోరడమైనది.

కమీషనరు

***Domalapai Dhandayathra***








Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in